T/AP/2024/0929/688/1180



G.Rajesh
CMD, INB MEDIA GROUP

# INB TIMES

తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ  సంపుటి : 03  సంచిక : 224  ఎడిటర్ : జి.రాజేష్  బుధవారం 24 సెప్టెంబర్ 2025  పేజీలు : 6  వెల రూ. 4.00

## మేమంతా గిరిజనేతరులమే

- మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు
- మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన
- స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

2 లో



# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమిషన్

### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు



హైదరాబాద్,ఐఎన్‌బి టైమ్స్ :
:నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు.

మిగతా 2లో

# నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

### కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: కోమటిరెడ్డి



నల్లగొండ,ఐఎన్‌బి టైమ్స్ :
బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలయ్యిందని..అది మునిగిపోయే నావ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. నల్గొండ జిల్లాలో ఓ నాయకుడు ఉన్నాడు.. ఎప్పుడూ గెలిచిన రెండు

మిగతా 2లో

## రాజధానిలో రీజనల్ ఆఫీసులు పెట్టండి

-రాష్ట్ర ప్రాజెక్టుల్లో భాగస్వాములుకండి
-బ్యాంకుల చైర్మన్లు, ఎండీలను కోరిన సీఎం చంద్రబాబు



అమరావతి, ఐఎన్‌బి టైమ్స్ : అమరావతిలో రీజనల్ ఆఫీసు ప్రారంభించాలని, అలాగే రాజధానిలో చేపట్టే వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ బ్యాంకుల చైర్మన్లు, ఎండీలను కోరారు. లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశంలో భాగంగా విజయవాడ వచ్చిన

మిగతా 2లో

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు



హైదరాబాద్,ఐఎన్‌బి టైమ్స్ :
అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత

మిగతా 2లో

## మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం
మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు



గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు.

# మేడారం సందర్శన.. అభివృద్ధి పనులపై సమీక్ష

- మేడారం చేసుకున్న పాపమేంది
- ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే
- కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్
- కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది
- జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
- గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి



ములుగు,ఐఎన్‌బి టైమ్స్ :
: ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

# కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

### లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు

### మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

ఖమ్మం,ఐఎన్‌బి టైమ్స్ :రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే. . పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానం చెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ



మిగతా 2లో

## మహిళా మంత్రుల డ్రెస్ కోడ్

రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగారెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. దయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు- తెలిపారు.

రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు- లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి. కాగా.. ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణలో గ్రూప్ ఫోటో, విజువల్ తీయించుకున్నారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు

ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డును సౌమ్య అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ఆటలో

చూపిస్తున్న ప్రతిభను సిఎం ప్రశంసించారు. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని క్రీడాకారిణి సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్ అథారిటీ- ఎండి సోనీ బాలాదేవి, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మహ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాల్గుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



అమరావతి,సెప్టెంబర్23 ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమో ద ముద్ర పడింది. మంగళ వారం సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు ప్రవేశపెట్టగా దీనిపై ఎమ్మెల్యేలు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాబట్టే రాష్ట్ర మంతటా ఎస్సీలు ఆనందంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. కర్ణాటక నుంచి గ్రూప్ ఆఫ్ టీ-మ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేశారని చెప్పారు. వర్గీకరణ దేశ వ్యాప్తంగా మొదటి సారి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు పరిచిన ఘనత చంద్రబాబు ది అని ఎమ్మెల్యే కొనియాడారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరవాత డీఎస్సీలో ఎస్సీలోని అన్ని కులాలకు ఉద్యోగాలు రావటం సంతోకరమని హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ వర్గీకరణ అసంభవమని అన్నారని మడకశిర ఎమ్మెల్యే గుర్తు చేశారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు



బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

# మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష

(మొదటి పేజి (తరువాయి)

ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షిం చారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైన ట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క -సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా



ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళి కలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు.

ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లా డుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపార

ు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు.

మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశిం చారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు

## రాజధానిలో రీజనల్ ఆఫీసులు పెట్టండి

(మొదటి పేజి (తరువాయి)

పలు బ్యాంకుల చైర్మన్‌లు, ఎండీలకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం హైటీ విందు ఇచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టులు గురించి వారికి వివరించారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మిస్తున్నందున విస్తృత అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఇప్పటికే వివిధ బ్యాంకులకు రాజధానిలో స్థలాలు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. 15 నెలల కాలంలో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, కేంద్ర సహకారంతో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వారికి తెలిపిన ముఖ్యమంత్రి... పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లు, జాతీయ రహదారులు, క్వాంటం వ్యాలీ తదితర పనుల పురోగతిని వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, ప్రణాళికల గురించి చెప్పారు. విద్యుత్, వ్యవసాయం, ఇరిగేషన్, విద్య, వైద్య రంగాల్లో, పౌర సేవల్లో టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నామని అన్నారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, పి నారాయణ, ఎంపీ బాలశౌరి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసులు శెట్టి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రామ సుబ్రమణ్యన్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎండీ దేవదత్త చంద్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ అశోక్ చంద్ర, ఇండియన్ బ్యాంక్ ఎండీ బినోద్ కుమార్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ రజనీష్ కర్నాటక్, కెనరా బ్యాంక్ ఎండీ సత్యనారాయణ రాజు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సీఎండీ పరమేందర్ చోప్రా, ఐఆర్‌డీఏఐ చైర్ పర్సన్ అజయ్ సేత్, నేషనల్ ఇన్సూరెన్స్ చైర్మన్ రాజేశ్వరీ సింగ్ ముని, ఎల్‌ఐసీ ఎండీ సత్పాల్ భాను, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ సీఎండీ భూపేష్ సుశీల్ రాహుల్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ సీఎండీ సంజయ్ జోషీ, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ఈడీ సంజయ్ లాల్లా తదితరులు హై టీలో పాల్గొన్నారు.

## నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

(మొదటి పేజి (తరువాయి)

రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమగోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమీషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమీషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమీషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమీషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

## మేమంతా గిరిజనేతరులమే

న్యూఢిల్లీ,సెప్టెంబర్23: ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి.మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది.

## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

వేల లోపు మెజార్టీనే ఇక మళ్ళీ గెలవడని జగదీష్ రెడ్డిని ఉద్దేశించి సెటైర్ వేశారు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం అని చెప్పారు. 30 ఏళ్లుగా తనను అక్కున చేరుకున్న కార్యకర్తలకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తా .. విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా వంద శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# పట్లవీడు గ్రామంలో జరిగిన స్వస్థ నారి

## - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



ఐ ఎన్ బి టైమ్స్, వెల్దుర్తి మండల ప్రతినిధి, సెప్టెంబర్ 23 బీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా స్వస్థనారి - స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 17.9.2025 నుండి 02.10. 2025 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 23.09.2025 న అనగా మంగళవారం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామ పంచాయతీ పరిధిలోని పట్లవీడు గ్రామం నందు గల ఎంపీపీ స్కూల్ నందు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మరీ ముఖ్యంగా మహిళలకు వచ్చే క్యాన్సర్ వ్యాధికి గురి కాకుండా తీసుకోవలసిన చర్యలపై వారికి అవగాహన కల్పించారు. మరియు ప్రస్తుతం ఉన్న సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్ , డెంగ్యూ వంటి విష జ్వరాలు రాకుండా పరిసరాల పరిశుద్ధతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు బత్తుల ఏడుకొండలు, బీరవల్లి అక్కిరెడ్డి, బోయిన చిన్న లింగయ్య, రాయంకుల కృష్ణ పాల్గొనగా, పిహెచ్ఎన్ ఏ.మంగమ్మ, ఎంపిహెచ్ఈఓ సుధాకర్, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్స్ పి.జయ, సిహెచ్. వెంకటేశ్వర్లు,

పి.శిరీష ,ఈ. ప్రసన్న, ఎం.శారద, ఏఎన్ఎం ఎల్.కోటేశ్వరమ్మ, సిద్దేశ్వరి, అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్త అంజలి మరియు మండాది ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు పట్లవీడు గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సుమారుగా 150 వరకు వైద్య సేవలు పొందినారు. వారిలో ఎక్కువగా బీపి ,షుగరు టెస్టులు చేపించుకోవడ%శీ% జరిగింది.

# టిడిపి మండల కన్వీనర్ పిల్లా చంటిబాబుకు ఘన సత్కారం...




ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, సెప్టెంబర్ 23....

టిడిపి సీనియర్ నాయకులు గోకవరం మండల కన్వీనర్ పిల్లా అర్జున సారధి (చంటిబాబు)ను కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు.మండల కన్వీనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించడంతోపాటు మండల పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై ముందుకు తీసుకెళుతున్నటువంటి నేపథ్యంలో చంటిబాబును మర్యాదపూర్వకంగా ఆర్ అండ్ టిడిపి నాయకులు కలవడం జరిగింది. మంగళవారం నాడు వెదురుపాకలో చంటిబాబు స్వగృహమునందు మర్యాదపూర్వకంగా కలసి సాలువాలు కప్పి , పూలమాలలు వేసి, పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బత్తుల సారంగదరుడు (యస్ బాబు),తంటి కొండ దేవస్థాన డైరెక్టర్ , వెదురుపాక మాజీ సర్పంచ్ బొట్టా రామకృష్ణ, ఆర్ అండ్ ఆర్ కాలనీ టిడిపి నాయకులు సిద్ధ సత్యనారాయణ, దేవీపట్నం సర్పంచ్ లంకపోసిరావు, లంకహరి కరీబండి విష్ణు, గేదెల చిన్న సుబ్బారావు,జనసేన గోకవరం నాయకులు వీరవల్లి పోసిబాబు లు పాల్గొన్నారు

# అధ్యక్షా... నియోజకవర్గంలో అవసరమైన వైద్య సదుపాయాలను మెరుగుపరచాలి

## ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ'

ఐ ఎన్ బి టైమ్స్ : సూళ్లూరుపేట ప్రతినిధి, సెప్టెంబర్ 23 అధ్యక్షా.. సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత 10 ఏళ్లుగా పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సదుపాయాలు కల్పించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నె లవల.విజయశ్రీ మంగళవారం అసెంబ్లీ సమావేశంలో ఆమె గళం వినిపించారు. 2011 జనాభా ప్రాతిపదిక ను పోలిస్తే నేడు అత్యధిక జనాభా పెరగడంతో వారికి వైద్య సేవలు అందేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమృద్ధి సిబ్బందిని ఏర్పాటు చేసి, పడకల సంఖ్యను కూడా పెంచేందుకు సహకరించాలని ఆరోగ్యం మంత్రిని కోరారు. అదేవిధంగా తీర ప్రాంత 18 గ్రామాలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఆనాడు ఏర్పాటుచేసిన 18 పడకల ప్రా. ఆ. కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరడం జరిగింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో అనేకులు డయాలసిస్ చికిత్స కోసం దూర ప్రాంతాలైన నెల్లూరు, తిరుపతి, కాళహస్తి పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, వారు అందుబాటులోనే డయాలసిస్ పొందేందుకు సులూరుపేట లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జాతీయ రహదారులపై ప్రమాదాలు జరుగుతూ సరియైన వైద్యం అందే పరిస్థితి లేకపోవడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి, నెల్లూరు, చెన్నై నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని అదుపు చేసేందుకు నియోజకవర్గంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆరోగ్యశ్రీని 25 లక్షలు వరకు పెంచి ఆదుకుంటున్నారన్నారు. అదేవిధంగా కీటక జనత వ్యాధులను కట్టడి చేసేందుకు పలు పారిశుధ్య పథకాలను అమలు చేస్తూ, ఆయన పరిపాలన



దక్షతను నిరూపించుకుంటున్నారని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు నియోజకవర్గంలో రెండు సామాజిక కేంద్రాలు,15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలో వైద్య సేవలు నిమిత్తం పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని మరికొన్ని ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రికి వివరించడం జరిగింది.

# ఆధార్ క్యాంపులను గ్రామ ప్రజలు వినియోగించుకోవలని వుల్లంగుల వెంకటేశ్వరరావు మండల అధికారి సూచన









ఐ ఎన్ బి టైమ్స్ దాచేపల్లి ప్రతినిధి గురజాల నియో జకవర్గం సెప్టెంబర్ 23

దాచేపల్లి మండలం నందు రేపటి నుండి అనగా బుధవారం స్పెషల్ ఆధార్ క్యాంపులు లు దిగువ తెలిపిన తేదీల ప్రకారం జరప బడుతున్నవి. కావున ఈ విషయాన్ని మరి ముఖ్యంగా ఉపాధ్యాయులు అలాగే గ్రామ ప్రజలకు అలానే పంచాయతీ కార్యదర్శులను తెలియచేస్తూ ది.24.09.2025 ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రామాపురం సచివాలయం నందు శ్రీనగర్, పొందుగల గ్రామాల వారు వినియోగించుకొనగలరు.ది.24.09.2025 మధ్యాహ్నం నుండి గామాలపాడు సచివాలయం నందు గ్రామాలపాడు గ్రామం వారు వినియోగించుకొనగలరు.ది.25.09.2025న కేసానుపల్లి గ్రామ సచివాలయం నందు కేసానుపల్లి, తక్కెళ్లపాడు, పెదగార్లపాడు గ్రామాల వారు వినియోగించుకొనగలరుది.26.09.2025 ఉదయం మాదినపాడు గ్రామ సచివాలయం నందు మాదినపాడు, సారంగపల్లి, కొత్తూరు గ్రామాల వారు వినియోగించుకొనగలరుది.26.09.2025 సాయంత్రం భట్రుపాలెం గ్రామ సచివాలయం నందు భట్రుపాలెం, కాట్రపాడు గ్రామాల వారు వినియోగించుకొనగలరుది.27.09.2025న ఉదయం ముత్యాలంపాడు గ్రామ సచివాలయం నందు ముత్యాలంపాడు గ్రామం వారు వినియోగించుకొనగలరుది.27.09.2025 సాయంత్రం తంగెడ గ్రామ సచివాలయం నందు తంగెడ గ్రామం వారు వినియోగించుకొనగలరు

కావున అందరు పంచాయతీ కార్యదర్శులు ఈ విషయమై విస్తృత ప్రచారం కల్పించి విద్యార్థులు ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మండల అధికారి కోరడమైనది

# గోకవరం సిహెచ్సి నందు ఘనంగా "జాతీయ ఆయుర్వేద దినోత్సవం"...




ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, సెప్టెంబర్ 23...

గోకవరం మండలం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు "జాతీయ ఆయుర్వేద దినోత్సవం "సందర్భంగా ఆయుర్వేద వైద్యాధికారి డా. జి. కేదార్ శర్మ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మరియు ఉచిత ఆయుర్వేద క్యాంపు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, ఏ. అరుణ, పి. అరుణ్ పాల్గొన్నారు. వారు ప్రజలకు ఆయుర్వేద వైద్యశాల అందుబాటులో వున్నది కావున ప్రతీ ఒక్కరు ఈ సేవలు ఉపయోగించు కోవాలని మరియు సేవ పఖ్వాడ్ కార్యక్రమం లో భాగంగా సి. హెచ్. సి నందు అందుచున్న వివిధ సేవలను అందరు ఉపయోగించుకోవాలని మాట్లాడారు. డా. శర్మ మాట్లాడు తూ ఆయుర్వేదం ప్రాచీన కాలం నుండి వస్తున్న వైద్యమని అందరు ఈ సేవలను ఉపయోగించు కోవాలని మరియు ఈ సంవత్సరము థీమ్ "ఆయుర్వేదమ్ ప్రజలకోసం మరియు ప్రర్యావరణమ్ కోసమని అందుకే ప్రజలందరూ ఈ సేవలు ఉపయోగించుకోవాలన్నారుఈ కార్యక్రమం లో వైద్యాధి కారులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, ఏ. అరుణ, పి. అరుణ్ హెడ్ నర్స్ విమలకుమారి మరియు ఎమ్. పి. హెచ్. ఏ లు పవన్, రమణ, ప్రసాద్ లు పాల్గొన్నారు...

# శ్రమ శక్తిని దోచుకోకండి... పని గంటలు 13కి పెంచకండి

## " సిఐటియు డిమాండ్ "




ఐ ఎన్ బి న్యూస్ : తిరుపతి క్రైమ్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు, శ్రమ శక్తిని దోచేస్తున్నారు, యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. 8 గంటల పని వేళలను 13 గంటలు పెంచాలనుకుంటున్న నియంతృత్వపు ఆలోచనలను మానుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తారుమారు చేస్తూ, పని గంటలు పెంచి పని భారం పెంచాలని ప్రయత్నిస్తున్న ఆలోచనలు విరమించుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ప్రజల గెలుపొంది గద్దెక్కిన నాయకులు కార్పొరేట్ వ్యవస్థకు దాసోహం అయిందనడానికి ఇలాంటి కార్మిక వ్యతిరేక నిర్ణయాలే రుజువుగా ఉంటున్నాయన్నారు. మహిళా కార్మికులను సైతం రాత్రి వేళల్లో పరిమితిని మించి పనిచేయించుకోవడం దుర్మార్గపు చర్యలుగా అభివర్ణించారు. మహిళలు శారీరక అలసట చెందుతూ, వారి ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావాలు చూపుతున్నాయని, సరియైన భద్రత కూడా ఉండడం లేదని పేర్కొన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయాలని చూస్తే కార్మిక సంఘాలు సంఘటితంగా ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెరగడం గురవయ్య, ప్రాంతీయ కార్యదర్శి గురునాథం, గంధం మణి, కుమార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# స్వస్థనారి సశక్తి పరివార్ అభినయ కార్యక్రమం జరిగినది.

ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం ప్రతినిధి సెప్టెంబర్ 23.రాజుపాలెం మండలం లోని గణపవరం-1 గ్రామములో స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగినది. డాక్టర్ రవితేజ నాయక్ మాట్లాడుతూ ఈ రోజు శిబిరం లో 143 మంది మహిళలలుకు పరీక్షలు చేసి మందులు అందుచేసినారు.మహిళలు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి కోరినారు. అయిష్ డాక్టర్ వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధారణ ఆరోగ్య పరీక్షలు గర్భాశయ క్యాన్సర్, స్క్రీనింగ్ పరీక్షలు రక్తహీనత, ఎనీమియా పరీక్షలు, సికిల్ సెల్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు, కౌమార దశలో ఉన్న బాలికలకు రుతుక్రమ పరిశు భ్రత గురించి తెలియజేయడం జరిగినది. కూటమి నాయుకులు డాక్టర్ టీ. పవన్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల




ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భిణీలు చిన్నారులు సద్వినియోగం చేసుకోనీ ఆరోగ్యాన్ని సమరక్షించుకోవాలని ఆయన కోరారు. వంటల్లో నూనె తక్కువగా వాడాలని చక్కెర తగ్గించుకోవాలని ఆకుకూరలు ప్రతిరోజు తీసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో నర్రా



సంధ్య రాణి,సుబ్బారావు, శేషగిరి, రమేష్,సంజీవ,హెల్త్ విజిటర్ ఉషారాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అలేఖ్య, ఆరోగ్య కార్యకర్త ప్రమీలబాయ్, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ర శాస్త్రవేత్తల సరసన వి ఎస్ యు వైస్ ఛాన్స్ లర్

### ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు



ఐ ఎన్ బి టైమ్స్ : నెల్లూరు ప్రతినిధి, సెప్టెంబర్ 23 నెల్లూరు, విక్రమ సింహపురి యూనివర్శిటీ (వి.ఎస్.యూ) వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మరో కీర్తి శిఖరాన్ని అధిరోహించారు. ప్రపంచ అగ్ర శాస్త్రవేత్తల జాబితాలో ఆయనకు స్థానం లభించింది. అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ పరిశోధకులు రూపొందించిన ఈ జాబితా అంతర్జాతీయంగా విశ్వసనీయత సాధించింది. వరుసగా 5వసారి ఈ జాబితాలో పేరురావడం గర్వించదగ్గ విషయం ఈసారి విక్రమ సింహపురి యూనివర్శిటీనుండి ఈగుర్తింపు రావడం సంతోషదాయకం.


భౌతిక శాస్త్రం, ఫోటానిక్స్, విభాగాల్లో ప్రొఫెసర్ శ్రీనివాసరావు చేసిన పరిశోధనలు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి. ఇప్పటివరకు ఆయన 270కి పైగా పరిశోధనా పత్రాలు, పుస్తక అధ్యాయాలు ప్రచురించగా, 25 మంది పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.ఈ విశిష్ట గౌరవం వి.ఎస్.యూ ప్రతిష్ఠను మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు కృషి, నిబద్ధత వల్లే ఈ గుర్తింపు లభించిందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, వివిధ విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

# శ్రేయ హాస్పిటల్ వారిచే సంతానానికి ఉచిత మెగా క్యాంప్



ఐ ఎన్ బి టైమ్స్ బెల్లంకొండ ప్రతినిధి సెప్టెంబర్ 23: మంగళవారం రోజున బెల్లంకొండ మండల కేంద్రంలోని రోజున జెండా చెట్టు దగ్గర పంచాయతీ ఆఫీస్ నందు శ్రేయ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా నిర్వహించబడింది. క్యాంపులో డాక్టర్ ఎం వసంత మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా సంతానంలేని, నీటి గడ్డలు,నీటి బుడగలు నెలసరి రానివారు లాప్రో స్కోపి,ఐ యు ఐ.,ఐ వి ఎఫ్.పిల్లల కోసం గర్భిణీ స్త్రీలు తరచూ సమస్యలు ఉన్నవారు. రిజిస్టర్ అయినవారికి మొదటి కన్సల్టేషన్ ఇవ్వబడుతుందని తెలియజేశారు. సంతానం లేని వారికి ట్రీట్మెంట్ కోసం అత్యాధునిక పరికరాలు అత్యున్నత వైద్యం చేయబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు బైసు వెంకటరావు, నామాల బ్రహ్మనా యుడు, పగడాలశ్రీనివాసరావు,చలవాది వెంకటేశ్వర్లు,గండేపల్లి వేణు, బిట్రగుంట సాంబయ్య,సయ్యద్ సైదుల్లా,సయ్యద్ సుభాని,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రియాశీలక కార్యక్రమాలకు దూరమవుతున్న వెన్నా సీతారామిరెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ బెల్లంకొండ ప్రతినిధి సెప్టెంబర్ 23:

బెల్లంకొండ మండలం,నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన వెన్నా సీతారామిరెడ్డి బెల్లంకొండ మండల టిడిపి కోర్ కమిటీ సభ్యులుగా పనిచేసి సేవల ందించిన వ్యక్తి పార్టీ కార్యక్ర మాలకు దూరంగా ఉంటానని చెప్పటం మండలంలో చర్చినినీ యాశంగా మారింది. ఈ సందర్భంగా వెన్నా సీతారామిరెడ్డి మాటా ్లడుతూ. ..పార్టీలోని అధిష్టానానికి, తనకు ఎలాంటి విభేదాలు, మనస్పర్థలు లేవని ఆరోగ్యరీత్యా, వ్యక్తిగత పనుల రీత్యా కొంతకాలం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నానని విలేకర్ల సమావేశంలో తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసినప్పటికీ పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహాయ సహకారాలు అందించారని ఆయనకు,ఇప్పటివరకు సహాయ సహకారాలు ఇచ్చిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కలు పెంపకం వలన జీవనాధారమైన ఆక్సిజన్ ఉత్పత్తి ఆహార భద్రత వాతావరణ మార్పులకు మొక్కల పెంపకం ఎంతో గా ఉపయోగపడుతుంది.

ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం ప్రతినిధి సెప్టెంబర్ 23.రాజుపాలెం మండలం దేవరంపాడు నగర వనరు పార్కులో మొక్కలు నాటారు. మొక్కలు పెంపకం ఆవశ్యకత జీవనాధారమైన ఆక్సిజన్ ఉత్పత్తి ఆహార భద్రత పర్యావరణం వాతావరణం మార్పులకు మొక్కలు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఫారెస్ట్ రేంజర్ డి వెంకటరమణ అన్నారు మంగళవారం రాజుపాలెం మండలం దేవరంపాడు నగర వనరు పార్కులో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో రాజుపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ మొక్కలు వ్యాధి నిరోధకత కలిగిన పంటలు అభివృద్ధి మరియు ఆర్థిక అభివృద్ధికి వంటి అనేక కారణాలపై ఆధారపడి ఉందని మొక్కలు ఆక్సిజన్ అందిస్తాయని కాలుష్యాన్ని తగ్గిస్తాయని ఆహారాన్ని అందిస్తాయని ఆయన తెలిపారు ఫారెస్ట్ డిఆర్ఓ బి వి ఎల్ నాయుడు మాట్లాడుతూ మొక్కలు పెంపకం వలన కాలుష్యాన్ని తగ్గిస్తాయని కాలుష్యం నియంత్రణ చెట్లు గాలిలోని కాలుష్యం కారకాలను తొలగిస్తాయని ఆయన తెలిపారు ఈ













కార్యక్రమంలో ఫారెస్ట్ డిఆర్ఓ మేరీ కుసుమల కుమారి గుండ్లపల్లి బీట్ ఆఫీసర్ ఎం శ్యామ్ కుమార్ హుస్సేనయ్య పి ఎస్ ఆర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చిల్డ్రన్ హోమ్ విద్యార్థులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు


# అగ్ర శాస్త్రవేత్తల సరసన వి ఎస్ యు వైస్ ఛాన్స్ లర్

### ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు

ఐ ఎన్ బి టైమ్స్ : నెల్లూరు ప్రతినిధి, సెప్టెంబర్ 23 నెల్లూరు, విక్రమ సింహపురి యూనివర్శిటీ (వి.ఎస్.యూ) వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మరో కీర్తి శిఖరాన్ని అధిరోహించారు. ప్రపంచ అగ్ర శాస్త్రవేత్తల జాబితాలో ఆయనకు స్థానం లభించింది. అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ పరిశోధకులు రూపొందించిన ఈ జాబితా అంతర్జాతీయంగా విశ్వసనీయత సాధించింది. వరుసగా 5వసారి ఈ జాబితాలో పేరురావడం గర్వించదగ్గ విషయం ఈసారి విక్రమ సింహపురి యూనివర్శిటీనుండి ఈగుర్తింపు రావడం సంతోషదాయకం.భౌతిక శాస్త్రం, ఫోటానిక్స్, విభాగాల్లో ప్రొఫెసర్ శ్రీనివాసరావు చేసిన పరిశోధనలు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి. ఇప్పటివరకు ఆయన 270కి పైగా పరిశోధనా పత్రాలు, పుస్తక అధ్యాయాలు ప్రచురించగా, 25 మంది పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.

ఈ విశిష్ట గౌరవం వి.ఎస్.యూ ప్రతిష్ఠను మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు కృషి, నిబద్ధత వల్లే ఈ గుర్తింపు లభించిందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, వివిధ విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.




# పట్లవీడు గ్రామంలో స్వస్థనారి

### - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 23: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా స్వస్థనారి - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని 17.9.2025 నుండి 02.10. 2025 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 23.09.2025 న మంగళవారం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీపీ స్కూల్ నందు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బి.లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. మహిళలకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలకు వచ్చే క్యాన్సర్ వ్యాధికి గురి కాకుండా తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న సీజనల్ వ్యాధులైన మలేరియా,టైఫాయిడ్ ,డెంగ్యూ వంటి విష జ్వరాలు రాకుండా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బత్తుల ఏడుకొండలు,బీరవల్లి అక్కిరెడ్డి, బోయిన చిన్న లింగయ్య, రాయంకుల కృష్ణ, పిహెచ్ఎన్ ఏ.మంగమ్మ,ఎంపిహెచ్ఈఓ సుధాకర్, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్స్ పి.జయ, సిహెచ్. వెంకటేశ్వర్లు, పి.శిరీష ,ఈ. ప్రసన్న, ఎం.శారద, ఏఎన్ఎం ఎల్.కోటేశ్వరమ్మ, సిద్దేశ్వరి, అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్త అంజలి, మండాది ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు పట్లవీడు గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సుమారుగా నూట యాభై వరకు వైద్య సేవలు పొందారు. వారిలో ఎక్కువగా బీపి ,షుగరు పరీక్షలు చేయించడం జరిగింది.

# బాండ్ లేకుండా విత్తన మొక్కజొన్న వేయరాదు

### : వ్యవసాయ అధికారి



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి సెప్టెంబర్ 22:

దుర్గి మండలం లోని ఓబులేసునిపల్లి గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యాక్రంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. మొక్క జొన్న విత్తనం వేసే ప్రతి రైతు కూడా తప్పని సరిగా కంపెనీ వద్ద నుండి బాండ్ తీసుకోవాలని తెలిపారు. బాండ్ తీసుకోని యెడల విత్తనాల కొనుగోలు కంపెనీ వారు చెల్లించవలసిన డబ్బుల్లో వ్యత్యాసలు వున్నా పరిష్కరించుకోవడానికి వీలు అవుతుంది. కావున ప్రతి రైతు కూడా విరిగా కంపెనీ వారిని అడిగి తీసుకోవాల్సినదిగా కోరడమైనదని తెలియజేశారు. మొక్కజొన్న వేసే రైతులు చివరి దుక్కిలో %ణూా ం ్రూూూం% లేదా 28.28.0 ం %్రూూూం% లేదా 14.35.14 ఆఖరి దుక్కిలో వేయవలెను. మండలంలోని కౌలు వేసే కౌలు రైతులు అందరు సంబంధిత %=ాఖ% ను సంప్రదించి కౌలు రైతు కార్డు పొందగలరని. ఖరీఫ్-2025 నకు సంబంధించి పంట వేసిన రైతులు అందరు కూడా పంట నమోదు కొరకు సంబంధిత రైతు సేవ కేంద్రంను సంప్రదించగలరని.పంట నమోదు చేసుకోవడం వలన పంటను ప్రభుత్వం వారు ప్రకటించిన మద్దతు ధరకు తమ పంటను అమ్ముకొనుటకు తోడ్పడుతుందని.పంట నమోదు ప్రక్రియ ఈ నెల 30 తో గడువు ముగుస్తుంది కావున రైతులందరు కూడా పంట నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది. ఇటీవల కురిసిన వర్షాలకి సూక్ష్మ పోషకాల లోపం వస్తుంది కావున ఎకరారానికి %ఝుస్త్రఅవంఱబఎ ంబశ్రీజూష్టేవ% 1 కేజీ మరియు ఫార్ములా -4 250 %స్త్రఎ% పిచికారి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుర్గి మండల వ్యవసాయ అధికారి, లు, లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మాచర్లలో ఈ నెల 23 నుంచి ఆధార్ స్పెషల్ క్యాంపులు



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి సెప్టెంబర్ 23:పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలో ప్రజల సౌకర్యార్థం ఈనెల 23 నుంచి 26 వరకు ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ళ వేణుబాబు తెలిపారు. రోప్ వే కాలనీ,పూర్ణయ్య షెడ్ బజార్, లింగబలిజ కాలనీలోని సచివాలయాల్లో ఈ డ్రైవ్ జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ యొక్క ఆధార్ కార్డు సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

# రౌఫ్ ఓవరాక్షన్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్



పాకిస్థాన్ పేసర్ హారీస్ రౌఫ్ ఓవరాక్షన్‌కు టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా హారీస్ రౌఫ్ అతిగా ప్రవర్తించాడు. భారత ఆటగాళ్లతో పాటు అభిమానులను తన చర్యలతో కవ్వించాడు. అభిషేక్ శర్మతో గొడవకు దిగాడు.అయితే బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ అతను చేసిన సంజ్ఞలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. భారత్‌కు చెందిన 6 రఫేల్ జెట్ ఫ్లైట్స్‌ను కూల్చామని, యుద్ధంలో తమదే విజయమని పేర్కొంటూ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతకు ముందు విమానాన్ని కూల్చేసినట్లు సైగలు చేశాడు. హారీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ పాకిస్థాన్ మాత్రం అతని అండగా నిలుస్తుంది. ఆ దేశానికి చెందిన మహిళా క్రికెటర్లు, ఫుట్ బాల్ ప్లేయర్లు హారీస్ రౌఫ్‌కు అండగా 6-0 సంజ్ఞలు చేస్తున్నారు.అతని సతీమణి సైతం హారీస్ రౌఫ్‌ను వెనకెసుకొచ్చింది. మ్యాచ్ ఓడినా.. యుద్ధం మాత్రం తామే గెలిచామని క్యాప్షన్‌గా పేర్కొంది. అయితే ఈ మ్యాచ్ రోజే హారీస్ రౌఫ్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయమో లేక మ్యాచ్ తర్వాతో తెలియదు కానీ.. హారీస్ రౌఫ్ సైగలను మడిచి పెట్టుకోవాలని సంజ్ఞలు చేశాడు. ఈ వీడియోతో పాటు హారీస్ రౌఫ్ సంజ్ఞలను ఎడిట్ చేసి కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు.





# రెచ్చిపోతున్న పాక్ మహిళా ప్లేయర్లు

పాకిస్థాన్ క్రికెటర్లు ప్లాన్ ప్రకారమే కవ్వింపులకు పాల్పడుతున్నారు. భారత్ చేతిలో ఎదురైన పరాజయాన్ని జీర్ణించుకోలేక.. అసత్య విషయాలను నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఆసియా కప్ 2025లో భాగంగా భారత్‌తో జరిగిన సూపర్-4 మ్యచ్‌లో పాకిస్థాన్ 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో హారీస్ రౌఫ్ 6-0 అంటూ సైగలు చేశాడు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ ప్రయోగించిన 6 రఫేల్ జెట్లను కూల్చామనే విషయాన్ని తెలియజేసేలా సంజ్ఞలు చేశాడు. 6 రఫేల్ జెట్ ఫ్లైట్స్‌ను కూల్చామని ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ అబద్దపు ప్రకటన చేసింది. ఇప్పటి వరకు ఈ 6 జెట్ ఫ్లైట్స్‌కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టలేదు. కానీ ఇది నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తోంది. భారత్‌తో హారీస్ రౌఫ్ 6-0 సంజ్ఞతో పాటు రఫేల్ ఫ్లైట్‌ను కూల్చేసామనే సైగలు కూడా చేశాడు. అతని తీరుపై సర్వత్రా విమర్శలు రాగా.. పాకిస్థాన్ నుంచి మాత్రం అతనికి మద్దతు పెరగుతోంది. హారీస్ రౌఫ్ సతీమణి సైతం అతని 6-0 సంజ్ఞను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. మ్యాచ్ ఓడినా.. యుద్ధం గెలిచామని క్యాప్షన్‌గా పేర్కొంది.హారీస్ రౌఫ్‌కు మద్దతుగా అందరూ 6-0 సంజ్ఞతో సంబరాలు చేసుకోవాలనే ఆదేశాలు పాక్ ప్రభుత్వం నుంచి క్రీడాకారులందరికి అందినట్లు తెలుస్తోంది. సోమవారం సౌతాఫ్రికాతో జరిగిన మహిళల వన్డే మ్యాచ్‌లోనూ పాకిస్థాన్ లేడీ క్రికెటర్లు నష్రా సంధు, సిద్ర అమిన్ 6-0 సంజ్ఞ చేశారు. అయితే వారి వ్యక్తిగత ప్రదర్శనను ప్రతిబింబించేలా సంబరాలు చేసుకున్నారని, భారత్‌ను ఉద్దేశించి కాదని కొందరు పాక్ జర్నలిస్ట్‌లు పోస్ట్‌లు పెడుతున్నారు. కానీ ఉద్దేశపూర్వకంగానే ఈ సంజ్ఞలు చేశారనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. శ్రీలంకలో జరుగుతున్న సాఫ్ అండర్ 17 టోర్నీలో భాగంగా భారత్‌తో జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాక్ ప్లేయర్ మహమ్మద్ అబ్దుల్లా కూడా ఇదే తరహా సంజ్ఞలు చేశాడు. గోల్ చేసిన వెంటనే భారత యుద్ధ విమానాలు కూలిపోయాయనే సంజ్ఞలు చేయడంతో పాటు 2019లో భారత వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ పాక్ విచారణ చేసే సమయంలో టీ తాగేఫొటో వైరల్ కావడంతో అలా యాక్ట్ చేస్తూ ట్రోల్ చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 3-2 తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను పాకిస్థాన్ నెటిజన్లు షేర్ చేస్తుండగా.. భారత నెటిజన్లు కౌంటర్ ఇస్తున్నారు. యుద్ధమైనా.. మ్యాచ్ అయినా.. భారత్‌దే విజయమని స్పష్టం చేస్తున్నారు.



# జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?

ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేదు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి రావడం ఖాయం. అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉపయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు.మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్ అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం.ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది.

# ఘనంగా బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక



చరిత్ర సృష్టించిన ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ

2025 ఏడాదికిగానూ ఫుట్‌బాల్‌కు సంబంధించిన బాలన్ డి'ఓర్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. సెప్టెంబర్ 23న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని థియేటర్ డ్యూ షాటెలెట్ వేదికగా బాలన్ డీఓర్ 69వ ఎడిషన్ అవార్డులు ప్రదానం చేశారు. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫుట్‌బాల్ అవార్డుల్లో బాలన్ డీఓర్ ఒకటి. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీలు చరిత్ర సృష్టించారు.ఔస్మాన్ డెంబెలె 2024-25 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పారిస్ సెయింట్-జెర్మెన్ (%ూూ+%) జట్టుకు సేవలు అందించాడు. మొత్తం 35 గోల్స్ సాధించడంతో పాటు 14 అసిస్ట్స్ సైతం అందించాడు. లిగ్ 1, ఫ్రెంచ్ కప్ ముఖ్యంగా యూఈఫ్ఏ ఛాంపియన్స్ లీగ్ టైటిల్ విజేతగా నిలపడంలో కీలకంగా వ్యవహరించాడు. ఈ విజయంతో ఔస్మాన్ డెంబెలె అవార్డు గెలిచిన 6వ ఫ్రెంచ్ ఫుటుబాల్ ఆటగాడిగా నిలిచాడు. ఐటానా బోన్మాటీ వరుసగా 3వసారి వీమెన్ బాలన్ డి'ఓర్ 2025 అవార్డు గెలిచింది. 2018లో ఈ అవార్డు ప్రారంభించినప్పటి నుండి 3వ సారి అవార్డు దక్కించుకుని ఈ ఘనత సాధించిన మొదటి ప్లేయర్ అయింది. అలాగే, పారిస్ సెయింట్-జెర్మెన్, ఆర్సెనల్ జట్లు పురుషులు, మహిళల ఫుట్‌బాల్‌లో అత్యుత్తమ క్లబ్ జట్లుగా నిలిచాయి. లూయిస్ ఎన్‌రికే, సరినా విగ్‌మన్ పురుషుల, మహిళల జోహాన్ క్రూఫ్ ట్రోఫీ సాధించారు. ఔస్మాన్ డెంబెలె, ఐటానా బోన్మాటీ సహాబాలన్ డి'ఓర్ 2025 అవార్డు వేడుకలో విజేతలుగా నిలిచారు.లమినే ఎమల్ అనే 18 సంవత్సరాల టీనేజ్ సంచలనం ఫుట్‌బాల్ లో అత్యుత్తమంగా ఎదుగుతున్న ప్లేయర్‌గా కాపా ట్రోఫీని రెండవసారి గెలుచుకున్నాడు. బార్సెలోనా మహిళల కోపా ట్రోఫీని కైవసం చేసుకుంది. విక్కీ లోపెజ్ ఈ అవార్డును గెలిచిన మొదటి మహిళగా నిలిచింది.ఇటలీ, మాంచెస్టర్ సిటి గోల్‌కీపర్ జియాన్‌లూజీ డొనారుమ్మా %ూూ+%కి మొదటి %ఖజుఖీూ% ఛాంపియన్స్ లీగ్ టైటిల్ రావడంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతడిని యాచిన్ ట్రోఫీ వరించింది.

సంపాదకీయం

## భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాళ్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధా లు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు  కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో  తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా

దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందిం చడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రయిక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో  పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సిందూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సిందూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదలయ్యాయి.

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం

- మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం
- పార్టీకి సంబంధం లేదని వెల్లడి
- వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన
- ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం



ఖమ్మం,సెప్టెంబర్23 మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయకత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్÷-కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయిం చుకుంటున్నదని మావోయిస్టు సీనియర్

నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు-, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటు-ందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నా మంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తు న్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాల రావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి లో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుం టు-న్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు- తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యం లో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది.ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక,  ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు-

మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు- తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటు-న్నట్టు- ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు- వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరు లతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు- పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు- 28 మంది కేంద్ర కమిటీ- సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు- పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల ప్రక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు-, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు- వెల్లడించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్టు- పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు మల్లోజుల వ్యవహారంతో మావోయిస్టుల్లో భేదాభిప్రాయాలు బట్టబయలు అయ్యాయి.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులు

**గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ**

**భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**

విజయవాడ,సెప్టెంబర్23(ఆర్ఎన్ఎ): శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండో రోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్రగాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టానదేవత. ఆ తల్లి అధిష్టాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని, పూజించిన వారికి సద్బుద్ధులు కలుగుతాయని,. పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.

దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుట మ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకా రంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది. ఇంద్రకీలాద్రిపై గాయత్రి దేవిగా దర్శనం ఇస్తున్న దుర్గమ్మ దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తెల్లవారు జామున 3 గంటల నుంచే దర్శనాలు ప్రారంభం అయ్యాయి.


కాగా దసరా నవరాత్రులలో మొదటి రోజు భక్తజనం విశేషం గా తరలివచ్చారు. 60 వేల మందికి పైగా భక్తులు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిరోజు పలు రకాల సేవల, దర్శన టికెట్ల రూపేణా రూ. 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ



సిబ్బంది చెప్పారు.




# ఆర్బీఐ రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చు..ఎస్బీఐ రీసెర్చ్




ఈ ఏడాది సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) కలిసి ఊరట కలిగించే నిర్ణయాలు ప్రకటించాయి. 12 లక్షల రూపాయల వార్షిక ఆదాయంపై ఇన్‌కమ్ ట్యాక్స్ రిబేట్, రోజువారీ వస్తువులపై జీఎస్టీ తగ్గింపు..రెపో రేటు తగ్గించడంతో ఈఎంఐలు తక్కువ అయ్యాయి. ఇప్పుడు ఆర్బీఐ రేట్ ప్యానెల్ మానిటరీ పాలసీ కమిటీ సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 1 వరకు మరోసారి సమావేశం కానుంది. ఈ సమావేశంలో రెపో రేటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తారా అనే చర్చ జోరుగా సాగుతోంది.

ఇప్పటివరకు ఏం జరిగింది?

ఈ రేట్ కట్ సైకిల్‌లో ఆర్బీఐ ఇప్పటికే మూడు సార్లు రెపో రేటును తగ్గించింది. ఫిబ్రవరి, ఏప్రిల్లో 25 బీపీఎస్ చొప్పున, జూన్‌లో 50 బీపీఎస్ తగ్గించింది. కానీ ఆగస్టు 2025లో జరిగిన పాలసీలో రెపో రేటును 5.5% వద్ద మార్పు లేకుండా ఉంచారు. న్యూట్రల్ స్టాన్స్‌తో ఉంచగా, ఇప్పుడు సెప్టెంబర్ 2025 పాలసీలో ఆర్బీఐ మరో 25 బీపీఎస్ తగ్గించవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%వాదీ×%) రీసెర్చ్ రిపోర్ట్ అంచనా వేస్తోంది.

రేట్ కట్‌లకు

ఎస్బీఐ రిపోర్ట్ ఏం చెప్తోందంటే సెంట్రల్ బ్యాంక్ కమ్యూనికేషన్ అనేది ఒక పాలసీ టూల్ లాంటిది. సెప్టెంబర్‌లో కూడా రెపో రేటు తగ్గించకపోతే అది ఒక రకమైన తప్పిదం (టైప్ 2 ఎర్రర్) అవుతుంది. అందుకే 25 బీపీఎస్ తగ్గింపు ఈ సమయంలో మంచి నిర్ణయమని తెలిపింది. జూన్ తర్వాత రేట్ కట్‌లకు అవసరమైన ప్రమాణాలు కొంచెం కఠినంగా మారాయని, అందుకే ఆర్బీఐ ఈ నిర్ణయాన్ని చాలా జాగ్రత్తగా కమ్యూనికేట్ చేయాలని రిపోర్ట్ సూచిస్తోంది. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటంతో రెపో రేటు తగ్గించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ద్రవ్యోల్బణం ఎలా ఉంది?

ఎస్బీఐ రిపోర్ట్ ప్రకారం ద్రవ్యోల్బణం (ఇన్‌ఫ్లేషన్) 2027 ఆర్థిక సంవత్సరంలో కూడా నియంత్రణలో ఉంటుందని అంచనా. జీఎస్టీ తగ్గింపు లేకపోయినా, సెప్టెంబర్, అక్టోబర్‌లలో ద్రవ్యోల్బణం 2% కంటే తక్కువగా ఉంది. 2027 ఆర్థిక సంవత్సరంలో సీపీఐ (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్) ద్రవ్యోల్బణం సగటున 4% లేదా అంతకంటే తక్కువగా ఉంటుందని అంచనా. జీఎస్టీ రేట్ల రీస్ట్రక్చరింగ్‌తో అక్టోబర్ సీపీఐ 1.1%కి పడిపోవచ్చు. ఇది 2004 తర్వాత అతి తక్కువ స్థాయి అవుతుంది.




## ట్రంప్ నిర్ణయంతో ఐటీ షేర్లు కుదేల్.. సూచీలకు భారీ నష్టాలు..

హెచ్1బీ వీసాల ఫీజును అమాంతంగా పెంచేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఐటీ సెక్టార్‌పై తీవ్ర ప్రభావం చూపనుందనే అంచనాలతో దేశీయ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఐటీ రంగంలో అమ్మకాలు వెల్లువెత్తడంతో స్టాక్ మార్కెట్లు రోజంతా నష్టాల్లోనే కదలాడాయి.

నిర్ణయంతో ఐటీ షేర్లు కుదేల్.. సూచీలకు భారీ నష్టాలు..

హెచ్1బీ వీసాల ఫీజును అమాంతంగా పెంచేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఐటీ సెక్టార్‌పై తీవ్ర ప్రభావం చూపనుందనే అంచనాలతో దేశీయ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఐటీ రంగంలో అమ్మకాలు వెల్లువెత్తడంతో స్టాక్ మార్కెట్లు రోజంతా నష్టాల్లోనే కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లు సానుకూలంగానే చలించినప్పటికీ ఐటీ స్టాక్స్ వెనక్కి లాగడంతో దేశీయ సూచీలు నష్టాలను చవిచూశాయి.




## యూపీఐ అంటే ఇదీ..

యూపీఐ ప్రస్తుతం నిత్య జీవితంలో ఒక భాగమైపోయింది. కేవలం డబ్బులు చెల్లించడమే కాకుండా దీని ద్వారా మెసేజీలు కూడా పంపించొచ్చు. ఇదే సౌలభ్యం ఓ జంటకు పోయిన ఫోన్ తిరిగొచ్చేలా చేసింది. రెడిట్‌లో షేర్ చేసిన ఈ పోస్టు ప్రస్తుతం తెగ ట్రెండవుతోంది. ఓ ఆటో డ్రైవర్ గొప్పదనం, యూపీఐ మెసేజింగ్ ఫీచర్ వల్ల పోయిన ఫోన్ తిరిగొచ్చి ందని సదరు వ్యక్తి చెప్పుకొచ్చారు అవ తన భార్య పోగొట్టుకున్న ఫోన్ యూపీఐ వల్ల తిరిగొచ్చిందని సదరు వ్యక్తి చెప్పారు. ఇదో అద్భుతమని కూడా వ్యాఖ్యానించారు. 'మేము ఆటోలో ఫోను మర్చిపోయాము. అప్పటికి ఆ ఫోన్‌లో సిమ్ కార్డు కూడా లేదు. దీంతో, ఆ నెంబర్‌కు కాల్ చేసే అవకాశం కూడా లేదు. ఆ ఫోన్ నా భార్యది. మొదట్లో ఎవరో ఎత్తుకెళ్లి ఉంటారని అనుకున్నాము. ఆ తరువాత ఆమె ఆటోలో మర్చిపోయి ఉంటుందని అనిపించింది. ఆటో డ్రైవర్‌కు యూపీఐ ద్వారా డబ్బులు చెల్లించాము. దీంతో, పేమెంట్ రిసీట్‌ను చెక్ చేశాము.

## వణికిస్తున్న ఇన్‌ఫ్లూయెంజా..

పిల్లలు, వృద్ధులు గర్భిణులు జాగ్రత్త



పస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు తదితర లక్షణాలతో జనం ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్‌లో ఈ లక్షణాలతో కూడిన రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. అయితే వర్షాకాలంలో ఏర్పడే వాతావరణ మార్పుల కారణంగానే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా హెచ్3ఎన్2 ఉపరకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా%ొ%. పంజా విసురుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న వారిలో దాదాపు 80 శాతం మంది ఇన్‌ఫ్లూయెంజా బాధితులే. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. వర్షాకాలంలో దీనిప్రభావం అధికంగా ఉంటుంది. అయితే ఈ ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలేంటి, ఇది రావడానికి గల కారణాలు, దీనికి అందుబాటులో ఉన్నచికిత్స, వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

సాధారణంగా వర్షాకాలంలో గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీని వల్ల వాతావరణంలోని వైరస్‌లు చురుకుగా మారి గాలిలో తేలుతుంటాయి. శ్వాస తీసుకున్నప్పుడు ఇన్‌ఫ్లూయెంజా, ఇతర వైరస్‌లు సులభంగా మన శరీరంలోకి ప్రవేశించి ప్రభావం చూపుతాయి. ఫలితంగా ఆయా వైరస్‌లతో కూడిన జ్వరాలు, జబ్బులు వస్తాయి. ఇన్‌ఫెక్టెడ్ రోగి తుమ్మినప్పుడు గాని, దగ్గినప్పుడు గాని ఆ వ్యక్తి నోటి తుంపర్ల నుంచి వచ్చే వైరస్ ఎక్కువ దూరం వ్యాప్తి చెందుతుంది. దీంతో ఒకరి నుంచి మరొక్కరికి సులభంగా ఈ వైరస్ వ్యాపిస్తుంది. దీంతో ఒక ఇంట్లో వైరల్ ఫీవర్స్ వచ్చాయంటే వెంట వెంటనే పొరుగిళ్లలోని వారికి కూడా అంటుకునే అవకాశం ఉంటుంది.

సర్వసాధారణం

డెంగ్యూ, చికున్‌గున్యా వంటి విష జ్వరాలతో పోల్చితే ఇన్‌ఫ్లూయెంజా పెద్ద ప్రమాదకరం కాదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఇది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అంటే వర్షాకాలం, శీతాకాలంలో ఎ, బి అనే రకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు జనంపై ప్రభావం చూపుతాయి.

ఎ-రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది వర్షాకాలం, చలికాలంలో ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఈ ఫ్లూ సోకిన వారిలో జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

బి-రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది కూడా చల్లటి వాతావరణంలో అంటే వానాకాలం, చలికాలంలోనే ప్రభావం చూపుతుంది. దీని లక్షణాలు కూడా దాదాపు ఎ-రకం ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలనే పోలి ఉంటుంది.

సాధారణంగా వర్షాకాలంలో ఎ, బి రకం ఫ్లూలే అధికంగా వస్తుంటాయి.

# బాదంనూనెను తాగవచ్చా..?

బాదంపప్పును తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. బాదంపప్పును తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేస్తాయి. బాదంపప్పును రోజూ నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు సూచిస్తుంటారు. బాదంపప్పులతో స్వీట్లను కూడా తయారు చేస్తుంటారు. అయితే బాదంపప్పు మాత్రమే కాదు, దీని నూనె కూడా మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. బాదంనూనెలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి బిటర్ ఆల్మండ్ ఆయిల్ కాగా మరొకటి స్వీట్ ఆల్మండ్ ఆయిల్. బిటర్ ఆల్మండ్ ఆయిల్ పేరుకు తగినట్లుగానే చేదుగా ఉంటుంది. దీన్ని ఔషధంగా లేదా మసాజ్ కోసం వాడుతారు. కనుక దీన్ని లోపలికి తీసుకోకూడదు. కానీ స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను మాత్రం నేరుగా లోపలికి తీసుకోవచ్చు. లేదా వంటకాల్లోనూ ఉపయోగించవచ్చు. ఈ క్రమంలోనే స్వీట్ ఆల్మండ్ ఆయిల్ వల్ల మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి.

గుండె ఆరోగ్యానికి..

స్వీట్ ఆల్మండ్ ఆయిల్ లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నూనెలో ఓలియిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. అందువల్ల ఈ నూనెను తీసుకుంటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

బాదంనూనెలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్దకం పోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశ్తి పెరుగుతాయి. తియ్యని బాదంనూనెను స్వల్ప మొత్తాల్లో తీసుకుంటే సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది.

చర్మ సంరక్షణకు..

బాదం నూనెలో విటమిన్ ఇ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోజూ ఒక టేబుల్ స్పూన్ తియ్యని బాదంనూనెను తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభించి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెను చర్మానికి లేదా శిరోజాలకు రాయవచ్చు. ఇది మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. చర్మానికి కావల్సిన తేమను,



మృదుత్వాన్ని అందిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి మేలు చేస్తుంది. బాదంనూనెలో ఉండే విటమిన్ ఇ వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. బాదంనూనెలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. చుండ్రు నుంచి బయట పడేలా చేస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి.

ఎలా తీసుకోవాలి..?

స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కొందరు వంట నూనెగా కూడా ఉపయోగిస్తారు. కొందరు నేరుగా తీసుకుంటారు. అయితే ఫుడ్ గ్రేడ్, అన్ రిఫైన్డ్, వర్జిన్ అనే పేర్లతో ఉండే స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను వాడడం మంచిది. ఇలా లభించూ నూనె అధిక నాణ్యతను కలిగి ఉంటుంది. పోషక విలువలు అధికంగా ఉంటాయి.

## రోజూ మధ్యాహ్నం సమయంలో మజ్జిగలో అల్లం రసం కలిపి తాగండి.



మజ్జిగను చాలా మంది ఎంతో ఇష్టంగా తాగుతుంటారు. మజ్జిగను అన్నంలో కలిపి తింటారు. లేదా నేరుగా తాగుతారు. మజ్జిగ ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందుతుంది. అందువల్ల మజ్జిగను సేవిస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. భారతీయులు మజ్జిగను ఎంతో కాలం నుంచి తమ రోజువారి ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు గాను చాలా మంది మజ్జిగను సేవిస్తుంటారు. దీని వల్ల వేసవి తాపం తగ్గుతుంది. శరీరంలోని వేడి తొలగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అయితే మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మజ్జిగలో అల్లం రసం కలిపి సేవించడం వల్ల పలు వ్యాధులు నయం అవుతాయని వారు అంటున్నారు. మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

జీర్ణ వ్యవస్థకు..

మజ్జిగ అద్భుతమైన ప్రో బయోటిక్ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఇది లాక్టో బేసిల్లస్ అనే మంచి బ్యాక్టీరియాను కలిగి ఉంటుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మజ్జిగను తాగితే జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అల్లం వల్ల జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీని వల్ల గ్యాస్ తొలగిపోతుంది. జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. మజ్జిగకు శరీరాన్ని సహజసిద్ధంగా చల్ల బరిచే గుణాలు ఉంటాయి. కనుక శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. వేడి వాతావరణంలో ఉండేవారు మజ్జిగలో అల్లం రసం కలిపి సేవిస్తే ఫలితం ఉంటుంది. శరీరంలోని వేడి తొలగిపోతుంది. అలాగే జ్వరం వచ్చిన వారు తాగితే త్వరగా కోలుకుంటారు.

# నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా

కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి 'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని



నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు



ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమిం చగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

# బేబీ బంప్‌తో కత్రినా కైఫ్

బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.



# పవన్, చిరు కాంబోలో మూవీ


## రామ్‌గోపాల్ వర్మ ఆసక్తిక పోస్ట్

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు.మీరిద్దరూ కలిసి ఒక



సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. చిరంజీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.

# మోడీ స్ఫూర్తిదాయక నేత - జాన్వీకపూర్



భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.



# ఓజీ అడ్వాన్స్ బుకింగ్ హంగామా

అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఒపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. బుకింగ్ వెబ్‌సైట్స్ బుక్ మై షో(ఇ÷ఖ ః÷ూ ÷ూరూ)తో పాటు- డిస్ట్రిక్ట్ యాప్‌లలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.

# మిరాయ్‌లో వైబ్ ఉంది పాట జోడింపు



యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్-ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'మిరాయ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించకపోవడం ఆ నిరాశకు కారణమైంది. యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చినవారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు- అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించ బోతున్నట్లు- తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ ఇప్పటికే వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేయగా, రానున్న రోజులలో మరిన్ని రికార్డులు సాధించనుందని అంటున్నారు.